అభివృద్ధి పనులకు శంకుస్థాపన



దుర్గానగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలో మొత్తం రూ.93 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఓల్డ్ మల్లాపూర్ వార్డు కార్యాలయం పైఅంతస్తు రూ.33 లక్షలు, దుర్గా నగర్‌లో సీసీ రోడ్డు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టబోయే పనులకు శంకుస్థాపన చేశారు. దశలవారీగా అవసరమైన చోటా పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, ఎస్వీ శివకుమార్, పొన్నాల మహేందర్, లలిత, రాజు, పీడీ మూర్తి, నయిమ్ అబాజీల్, యాకస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



పెద్దరాయుని చెరువు వద్ద పరిశీలిస్తున్న మేయర్ విజయలక్ష్మీ, అధికారులు, కార్పొరేటర్లు

అల్వాల్: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం అల్వాల్‌లోని పెద్దరాయుని చెరువు, కొత్త చెరువును, ఫుట్‌బాల్ గ్రౌండ్‌ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయకచవితి వరకు నిమజ్జనానికి చెరువుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, కార్పొరేటర్లు శాంతి, రాజ్ జితేంద్రనాథ్, డీసీ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఎంటమాలజీ ఎస్ఈ ఉదయ్, డీఈ రఘుపతి, ఏఎంహెచ్‌వో రజిని, ఎస్ఎస్ ప్రభాకర్, ఈఈ శాంతి, డీఈ ప్రశాంతి, ఏఈ రవి, యూబీడీ ప్రవీణ, నర్సింహారెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండపాల వద్ద సీసీ కెమెరాలు పెట్టాలి: ఏసీపీ

మల్కాజిగిరి: గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి కోరారు. శుక్రవారం పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులు, మండపాల నిర్వాహకులు, రాజకీయ నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మండలపాల వద్ద వీలైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్వాహకులు షిఫ్టులవారీగా మండపాల వద్ద ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ నిమజ్జనం అయ్యే వరకు బెల్ట్‌షాపుల మూసివేతకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహ, ఎస్ఐలు కొండలు, శంకర్, గణేష్‌బాబు, సునీల్‌కుమార్, ఉపేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ చక్రపాణి

దశలవారీగా సమస్యల పరిష్కారం



కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసిన వెంకట్‌రెడ్డినగర్ కాలనీవాసులు

కుషాయిగూడ: దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. నూతనంగా ఎన్నికైన చర్లపల్లి డివిజన్ వెంకట్‌రెడ్డి నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం ఆమెను కలిసి కాలనీ సమస్యలను వివరించారు. సీసీ రోడ్డు నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సామర్థ్యం పెంపు వంటి సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం లభించేలా చూస్తానన్నారు. అనంతరం ఆమె నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నరసింహగౌడ్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణ, ముత్యాలు, మురళీధర్, సాయికుమార్, కోశాధికారి శ్రీకాంత్, పెంటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిమిషాంబదేవి ఆలయంలో పూజలు



బోడుప్పల్: శ్రావణ మాసం చివరి శుక్రవారం బోడుప్పల్ పెంటారెడ్డి కాలనీలోని శ్రీనిమిషాంబదేవి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. భక్తులు అమ్మవారికి సారె, ఒడిబియ్యం పోశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మల్కాజిగిరి ట్రాఫిక్ సీఐగా నరసింహ



మల్కాజిగిరి: మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐగా బి.నరసింహ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్.రవి సిటీకి బదిలీకాగా ఆయన స్థానంలో నరసింహ నియమితులయ్యారు. గతంలో మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేశారు. మల్కాజిగిరి ప్రాంతం మీద అవగాహన ఉందని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

కనులపండువగా శ్రీ కృష్ణుడి ఊరేగింపు

కుషాయిగూడ: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక మల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ కృష్ణుడి ఊరేగింపు కనుల పండువగా సాగింది. కృష్ణాష్టమి సందర్భంగా మల్లాపూర్, న్యూ నర్సింహ్మనగర్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీ కృష్ణుడి ప్రతిమను ఏర్పాటు చేశారు. గత ఐదురోజులు పూజలందుకున్న శ్రీ కృష్ణుడి ప్రతిమను చివరిరోజు ఎన్‌టీఆర్‌నగర్, శాంతినగర్, మీర్‌పేట్, బండబావి, న్యూనర్సింహ్మనగర్ వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ ప్రభుదాస్ పాల్గొని ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు ఎంవీ నరసింహారావు, రమేష్ రాథోడ్, రమాదేవి, భూలక్ష్మీ, దీపారాణి, దేవిశ్రీ, నవనీత, శోభారాణి, అనురాధ, దివ్యశ్రీ, ప్రణతి, ప్రమిద, రాజేశ్వరి, కృష్ణవేణి, విజయ్‌కుమార్, మురళీ, గిరికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కృష్ణుడి ఊరేగింపును ప్రారంభించిన కార్పొరేటర్ ప్రభుదాస్

ట్రంక్‌లైన్ పూడికతీత

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో ట్రంక్‌లైన్ పూడికతీత పనులను జలమండలి, ఇంజనీరింగ్ అధికారులు ప్రారంభించారు. ట్రంక్ లైన్ పూడికతీత పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారం క్రితం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు పూడికతీత పనులను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పరిశీలించారు. మొదటి మ్యాన్‌హోల్ నుంచి చివరి మ్యాన్‌హోల్ వరకు డీప్ క్లీనింగ్ చేయాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మేకల ముత్యంరెడ్డి, విఠల్‌యాదవ్, సంజన్న, కట్ట బుచ్చన్నగౌడ్, గియాసుద్దీన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



పూడికతీత పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

అభయాంజనేయ ఆలయంలో స్పీకర్ పూజలు



అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారామ కల్యాణోత్సవంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులు



ఉప్పల్ రామాలయంలో శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

ఉప్పల్: ఉప్పల్ ఎన్‌జీఆర్ గేట్ వద్ద గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవానికి హాజరైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆయల కమిటీ, దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటి మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, బండారు శ్రీవాణి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి, ఎండోమెంట్ ఆర్‌జేడీ రామకృష్ణారావు, అసిస్టెంట్ కమిషనర్ శేఖర్, ఆలయ ఈవో భాగ్యలక్ష్మీ, శ్రీకాంత్, ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, సంతోష్, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. కాగా, ఉప్పల్ రామాలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం రామజన్మ నక్షత్రం సందర్భంగా నిర్వహించిన శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రాఘవదాస్ శర్మ, దేవీ ప్రసన్న శర్మ, ఎంవీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలతో మమేకం'

మౌలాలి: ప్రజలతో మమేకం అనే కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఏసీపీ కుషాయిగూడ మహేష్, నేరేడ్‌మెట్ సీఐ సందీప్‌తో పాటు ఎస్ఐ శ్రీనివాస్, పోలీసులు సాయినాథ్ పురంలోని వీక్లీ మార్కెట్ ఫుడ్ పెట్రోలింగ్ చేసి ప్రజలతో మమేకం కావడంతోపాటు అందరికీ మంచి జరిగే విధంగా పోలీసులు చూస్తారని ఈ కార్యక్రమం చేపట్టారు.

శ్రీసత్యసాయి సేవాసమితి వరలక్ష్మీవ్రతం

అల్వాల్: అల్వాల్ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం వైభవంగా నిర్వహించారు. ఈ వ్రతానికి మహిళలు హాజరై భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం చేశారు. ఈ కార్యక్రమంలో జోగేశ్వరి దేవి, నమ్రత ఈశ్వర్‌రావు, సూర్యకుమారి, రమాదేవి, ఈశ్వరి, పద్మ, రాణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బఫర్ జోన్‌లో అక్రమ ప్రహరీ కూల్చివేత

మల్లాపూర్: నాచారం అన్నపూర్ణ కాలనీలోని సర్వే నెంబర్ 106లో బఫర్ జోన్‌ను కబ్జా చేసి నిర్మించిన ప్రహరీని ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది కూల్చివేశారు. బఫర్ జోన్‌లో నిర్మాణాలను ఆపాలంటూ అన్నపూర్ణ కాలనీవాసులు ఎండీ రమేష్‌గౌడ్, స్వామి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

ఎలక్ట్రికల్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు

రామంతాపూర్: రామంతాపూర్ ప్రధాన రహదారిలోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా భారత ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి ఇనిస్టిట్యూట్ ప్రహరీ, ఎస్వీఎస్ గ్రాండ్ హోటల్ ప్రాంతాల్లో రాష్ట్ర ఇంధన పునరుత్పత్తి అభివృద్ధి సంస్థ, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రెండు ఎలక్ట్రికల్ వెహికల్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. త్వరలోనే ఉప్పల్ సర్కిల్‌లోని అన్ని ప్రాంతాల్లో మరిన్ని ఎలక్ట్రికల్ వెహికల్ చార్జింగ్ స్టేషన్ యంత్రాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ఇంధన పునరుత్పత్తి సంస్థ అధికారులు తెలిపారు.

అన్ని కాలనీల్లో ఫాగింగ్ చేయాలి

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్‌నగర్ కాలనీలో దోమల నివారణ కోసం చేస్తున్న ఫాగింగ్ కార్యకలాపాలను శుక్రవారంరాత్రి మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారం సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీలో నెలకు రెండుసార్లు ఫాగింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్ అసోసియేషన్ అధ్యక్షుడి మృతి



ఉప్పల్: ఉప్పల్ ప్రశాంత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశ్రాంత ఐఆర్ఎస్ ఈఈ సూదిని రామలింగారెడ్డి(83) శుక్రవారం గుండెపోటు మృతి చెందారు. ఆయనకు భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఉద్యోగ విరమణ తరువాత రామలింగారెడ్డి అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన నివాసముంటున్న కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. కాలనీలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించారు. సీనియర్ సిటిజన్స్, యువతకు ఉపయోగపడేలా యోగా సెంటర్, డాన్స్ తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. రామలింగారెడ్డి అంత్యక్రియలు ఆదివారం ఉదయం 10.30 గంటలకు నాగోల్‌లోని మమతానగర్ శ్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

అధికారుల తీరు అధ్వానం: కార్పొరేటర్

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఇంజనీరింగ్ అధికారుల తీరు అధ్వానంగా ఉందని కార్పొరేటర్ శ్రవణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం సఫిల్‌గూడ చెరువు వద్ద గుర్రపుడెక్క తొలగింపు పనులను ఆయన పరిశీలించారు.పనులు నత్తనడకన జరగడానికి కారణాలను డీఈ మహేష్‌ను అడిగి తెలుసుకున్నారు. టెండర్ ప్రకారం హిటాచీలను ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. మల్కాజిగిరిలో అక్రమ నిర్మాణాలకు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులే కారణమన్నారు. ప్రభుత్వం మల్కాజిగిరిలో జరిగిన, జరుగుతున్న నిర్మాణాలపై తనిఖీలు నిర్వహించాలని కోరారు. కాగా, మల్కాజిగిరి పోలీసు విభాగం గణేష్ ఉత్సవాలు, నిమజ్జనంపై నిర్వహించిన కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ తూతూ మంత్రంగానే జరిగిందని శ్రవణ్ అన్నారు.

రెడ్డికాలనీ అధ్యక్షుడిపై దాడి.. పలువురిపై కేసులు

కుషాయిగూడ: రోడ్డు ప్రమాద ఘటనలో ఇరు వర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణను అడ్డుకునే ప్రయత్నం చేసిన రెడ్డికాలనీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డిపై పలువురు దాడికి పాల్పడ్డారు. చర్లపల్లి పోలీసులు తెలిపిన వివరాలు.. రెడ్డికాలనీకి చెందిన వసంతనాథ్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం తన కారులో రోడ్డు నెంబరు-1లో ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా మరో కారు రావడంతో వెనుక ఉన్న ద్విచక్రవాహనాన్ని గమనించకుండా కారును రివర్స్ తీస్తున్నాడు. దీంతో కారు బైక్‌కు తగిలి వీల్ కవర్ విరిగిపోయింది. వెంటనే తేరుకున్న వసంత్‌నాథ్‌రెడ్డి కారు దిగి బైక్ రిపేరు చేయిస్తానని సర్దిచెప్పినా వినకుండా 'మా బాబాయి వస్తున్నాడు ఆగాలి' అంటూ ద్విచక్రవాహనదారుడు నిలిపివేశాడు. పది నిమిషాల తరువాత అతడి బాబాయితో పాటు మరో పదిమంది వచ్చి వసంత్‌నాథ్‌రెడ్డిని బూతులు తిడుతూ దాడి చేశారు. కాలనీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి గమనించి అక్కడికి వెళ్లి వారిని సముదాయించేందుకు ప్రయత్నించగా అతడిపై కూడా దాడికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు భార్గవ్, అంజి, కురుమూర్తి, చెన్నయ్యతోపాటుగా మరికొంత మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ శేఖర్ తెలిపారు.

గణేష్ ఉత్సవాల నిర్వహణపై దిశానిర్దేశం

కాప్రా: రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జగన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ, విద్యుత్, పోలీసు శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ అంజయ్య, ఈఈ హరిలాల్, ఏసీపీ గిరిరాజ్, జమ్మిగడ్డ పీహెచ్‌సీ వైద్యాధికారి రమాదేవి, జలమండలి డీజీఎం సతీష్, కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కాసం మహిపాల్ రెడ్డి, మహేష్, భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు రేగళ్ల సతీష్ రెడ్డి, కమల్ పంత్ తల్లావజ్జుల తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ అయ్యప్పస్వామి టెంపుల్ ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినయ్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఈస్ట్ బాలాజీ హిల్స్, బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, పద్మావతి కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. సరస్వతినగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు అశోక్‌నగర్, ప్రశాంత్‌నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ మైలారం స్వామి వెల్లడించారు. మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు రాజలింగం కాలనీ ఫేస్ 1, 2, బొల్లిగూడ, మహాలక్ష్మినగర్, సూరజ్‌నగర్, బాలాజీనగర్, ఎస్వై నగర్, అయోధ్య కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అల్వాల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు. అల్వాల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ భూపతిరావునగర్ ఫీడర్‌లో శనివారం ఉదయం 11 నుంచి 11:30 వరకు భూపతి రావునగర్, శక్తిగణేష్‌నగర్, అల్వాల్ హిల్స్ ప్రాంతాల్లో, మచ్చబొల్లారం సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీరెడ్డి ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12:00 వరకు సూర్యనగర్, అల్వాల్ ప్రధాన రహదారి, అల్వాల్ ప్రాంతాల్లో, భూదేవినగర్ సబ్‌స్టేషన్‌లోని 11 కేవీ గొల్లగూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుండి 1:30 వరకు గొల్లగూడ కమాన్, బృందావన్ కాలనీ, రాజునగర్, ద్వారకానగర్, భూదేవినగర్, ప్రందేతీల కాలనీ, ఆర్‌బీఐ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

రామంతాపూర్: విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పాశం సత్తయ్యకాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం మూడు నుంచి 4.30 గంటల వరకు రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజ్ గణేష్‌నగర్, మధురానగర్, పీఎస్ కాలనీ, శ్రీనివాసపురం, విశాల్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 11.30 నుంచి 1 గంట వరకు గంగా యమునా సరస్వతి బ్లాక్ దూరదర్శన్ క్వార్టర్స్, విశాల్ బిల్డింగ్ గణేష్‌నగర్, గుప్తా గార్డెన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రాములు తెలిపారు.

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ అనంత సరస్వతీనగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అనంత సరస్వతీనగర్, షిరిడీ నగర్, ఆదర్శనగర్ కాలనీల్లో, 11 కేవీ ఎస్ఎండీసీ కాలనీ ఫీడర్ పరిధిలో కళ్యాణ్‌నగర్, ఎస్ఎండీసీ కాలనీ, ఈస్ట్ ఆనంద్‌బాగ్, బ్యాంక్ కాలనీ, తాళ్లబస్తీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

కుషాయిగూడ: చర్లపల్లి సబ్‌స్టేషన్-2, పలు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పృథ్వీరాజ్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. వాసవిశివనగర్ ఫీడర్ పరిధిలోని వాసవిశివనగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, మారుతీ ఎన్‌క్లేవ్, లక్ష్మీనర్సింహ్మ కాలనీ, మీనాక్షినగర్, శివసాయినగర్ కాలనీల్లో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, నాగారం ఫీడర్ పరిధిలోని రెడ్డికాలనీ, భగవాన్ కాలనీ, చక్రిపురం, టీచర్స్‌కాలనీ, మధురనగర్, ద్వారకపురి కాలనీ, మారుతీకాలనీల్లో మధ్యాహ్నం 12 నుంచి 12:30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

మేడిపల్లి: 11 కేవీ బుద్ధానగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11.00 నుంచి 11.30 వరకు పీఅండ్‌టీ కాలనీ, బుద్ధానగర్, మల్లికార్జున నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

- 11 కేవీ వెంకటసాయి నగర్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11.30 నుంచి 1.00 గంటల వరకు కరెంటు ఉండని ప్రాంతాలు ఎంఎల్ఆర్ కాలనీ, ప్రతాప్ ఎన్‌క్లేవ్, దత్తాత్రేయ నగర్, సీపీఆర్ఐ కాలనీ, నందినగర్, వెంకటసాయి నగర్, ప్రీవిలేజ్, క్రిష్ణానగర్.
- 11 కేవీ చెంగిచెర్ల ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు కరెంటు ఉండని ప్రాంతాలు పీ అండ్ టీ కాలనీ, కమలానగర్, వెస్టు కమలానగర్, విశ్వం విహార్ కాలనీ, గురు ఎన్‌క్లేవ్, సుమ రెసిడెన్సీ, అయోధ్య కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారి ఏఈ హరినాథ్ తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి: మేయర్



విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్

బోడుప్పల్: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. చెంగిచర్ల 1వ డివిజన్ పరిధిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ అక్క మహంకాళి, బీరప్ప కామరాతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు పులకండ్ల జంగారెడ్డి, దానగల్ల యాదగిరి, కృపాసాగర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించేలా శిక్షణ

బోడుప్పల్: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రత్యేక తర్ఫీదునిస్తున్నట్లు కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాల వ్యవస్థాపకుడు రితేష్ అన్నారు. మెరీడియన్ పాఠశాలలో జరిగిన ఇంటర్ స్కూల్ ప్రవాహ్ కార్యక్రమంలో పది పాఠశాలలు పాల్గొన్నాయి. వాటిలో కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు గీతాలాపన, నుక్కడ్ నాటక్, టంగ్రాం అంశాల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నట్లు వెల్లడించారు. కవర్ ఆస్ కార్యక్రమంలో ద్వితీయ బహుమతి లభించగా వారిని ఆయన అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కస్తూరిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయ పునఃనిర్మాణ భూమిపూజ



భూమి పూజలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత తదితరులు

ఉప్పల్: చిలుకానగర్ శివాలయంలో చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయ పునఃనిర్మాణ కార్యక్రమంలో శుక్రవారం వేదపండితుల మంత్రోచ్చారణతో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్ లైన్ నెంబర్-22లో 22 లక్షల వ్యయంతో కమ్యూనిటీ మొదటి అంతస్తు పనులను కొబ్బరికాయ కొట్టి కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తాన్నారు. కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, కాలనీవాసులు శశి, బాలరాజ్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, సాయి, సురేష్, శ్రీకాంత్, గోపాల్, జగదీష్‌చారి, శివ, బల పాల్గొన్నారు.